**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 09.12.2024** **సమయం 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1.తెలంగాణ రాష్ట్ర ఆస్తిత్వాన్ని , నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఉత్సవాలలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు పాల్గొనాలని ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

2. తెలంగాణా ప్రాంతాన్ని ఆనాటి నిజాం నుండి విముక్తి చేసిన సెప్టెంబరు 17 ను కూడా అధికారికంగా నిర్వహించాలని శాసనసభలో బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

3. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో శాసనసభలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు.

4. వేములవాడ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ జర్మనీ పౌరుడేనని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఆయనకు 30 లక్షల రూపాయల జరిమానా విధించింది.

**CM-ASSEMBLY:**

తెలంగాణ రాష్ట్ర ఆస్తిత్వాన్ని , నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా అధికారికంగా రూపుదిద్దిన తెలంగాణ తల్లి విగ్రాహావిష్కార ఉత్సవాలలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు పాల్గోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు . శాసనసభ సమావేశాల ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. కాంగ్రెసు పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజునే తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణను అధికారికంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇక ఏటా డిసెంబరు 9 న తెలంగాణా తల్లి అవతరణ దినోత్సవం అధికారికంగా జరుపుకొనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రజల తరఫున సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.సోనియా గాంధీ తో రాష్ట్రానికి విడదీయలేని అనుబంధం ఉందని అన్నారు. సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు తమ ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందనీ , తెలంగాణ తల్లి అంటే 4 కోట్ల మంది బిడ్డల భావోద్వేగం అనీ అంటూ ,రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహాన్ని రూపకల్పన చేసినట్లూ ముఖ్యమంత్రి తెలిపారు.

సౌండ్ బైట్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారనీ , ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆనాడు సోనియాగాంధీ.. తెలంగాణ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు 2009 లో ఇదే రోజున ప్రకటించారనీ గుర్తు చేశారు.

**TELANGANA TALLI**

ప్రజా పాలన విజయోత్సవాల ముగింపు సందర్భంగా ఈ రోజు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా ఈ సాయంత్రం సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి శాసనసభలో కీలక ప్రకటన చేశారు. విగ్రహావిష్కరణ , అనంతరం భారీగా బాణసంచా , డ్రోన్ షో, సాంస్కృతిక

కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రాంతాలు, చారిత్రక కట్టడాలన్నీ విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

(డెస్క్)

**బిజెపి**

బిజేపి సభ్యులు పాల్వాయ్ హరీష్ బాబు , పాయల్ శంకర్ మాట్లాడుతూ , వెనుకబడిన ప్రాంతాలలో కూడా మార్పుకు పూనుకో వాలని కోరారు. తెలంగాణ ప్రాంతాన్ని ఆనాటి నిజాం నూంచి విముక్తి చేసి న సెప్టెంబరు 17 ను కూడా అధికారికంగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వానికి తెలంగాణ తల్లి విగ్రంలో మార్పులు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ , సభలో అన్ని పక్షాలతో సంప్రధించి ఉండాల్సిందని BJP సభ్యులు అభి-ప్రాయపడ్డారు. పలువురు అధికార, ప్రతిపక్ష సభ్యులు ఈ అంశంపై చర్చలో పాల్గొన్నారు.

కాగా, మంత్రులు D శ్రీదర బాబు , పొన్నం ప్రభాకర్ , కోమటి రెడ్డి వెంకట రెడ్డి సభలో మాట్లాడుతూ, తెలంగాణ చరిత్రకు , వరసత్వానికి, సంస్కృతికీ, అద్దం పట్టేలా తెలంగాణ తల్లి విగ్రహం రూపొందిందనీ చెప్పారు. ప్రతిపక్ష BRS సభ్యులు కూడా సభకు వచ్చి , రాజకీయాలకు అతీతంగా ఈ అంశాలపై చర్చలో పాల్గొవాలని సూచించారు.

**------MSM/MSL**

యాడ్ అసెంబ్లీ

సిపిఐ సభ్యులు సాంబశివరావు మాట్లాడుతూ... గత ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పన విషయంలో ప్రతిపక్షాలను సంప్రదించలేదని గుర్తు చేశారు. ప్రజల భావనలతో మడిపడ్డ తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన విషయంలో విభేదాలు పక్కనపెట్టి రాజకీయ పక్షాన్ని ఒక్క తాటిపైకి రావాలని సూచించారు. సెప్టెంబర్ 17న విమోచన దినాన్ని కూడా

అధికారికంగా జరపాలని ప్రభుత్వానికి సూచించారు

**------MSM/MSL**

**GANDHIBHAVAN**

కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకల ను రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిస్తున్నారు. పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీ హనుమంతరావ్ నేతృత్వంలో భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ బలమురి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టీపీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరాన్ని ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్సీ ప్రారంభించారు.

(desk)

**కెటిఆర్ అరెస్ట్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యాపారవేత్త అదానీ చిత్రాలతో వున్న టీ షర్టులు ధరించి అసెంబ్లికి వచ్చిన పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు సభలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు తో సహా పలువురు పార్టీ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులను పోలీసులు ఈ సందర్భంగా అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద దీనికి నిరసన తెలుపుతూ... బిఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. తారక రామారావు, హరీష్ రావు ఈ సందర్భంగా మాట్లాడారు.

డెస్క్

**HARISH RAO**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన సాగిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం

పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాలీగా అసెంబ్లీకి వస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు , ప్రతిపక్షాల గొం తు నొక్కే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.

**(desk)**

**Chennamaneni Ramesh**

**వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ జర్మనీ పౌరుడేనని తెలంగాణహైకోర్టు స్పష్టం చేసింది. పౌరసత్వం కేసులో దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. జర్మనీ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని.. తప్పుడు డాక్యుమెంట్లతో గత 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించారని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఆయనకు 30 లక్షల రూపాయల జరిమానా విధించింది. జరిమానా మొత్తాన్ని నెల రోజుల్లో చెల్లించాలని స్పష్టం చేసింది. దీనిలో 25లక్షల రూపాయలు ప్రస్తుత ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు, మరో 5లక్షల రూపాయలు లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. తప్పుడు సమాచారంతో ఎన్నికల్లో పోటీ చేశారంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ గతంలో చెన్నమనేని రమేశ్‌కు వ్యతిరేకంగా ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు.**

**( desk)**

**PONNAM PRABHAKAR**

రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో ఒకే ఆహార మెనూ అమలు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బీసీ గురుకులాలపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. పాఠశాలల్లో సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తేవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, ఆహారం నాణ్యతలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**(డెస్క్)**

**ASIFABAD**

ఆసిఫాబాద్  జిల్లాలో అకాల వర్షాల కారణంగా పత్తి కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు  జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్ తెలియచేశారు. జిన్నింగ్ మిల్లులలో ఉత్పత్తి నిలిచిపోయి, పత్తి, పత్తి గింజల నిల్వలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్ , కాగజ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలోని ఆసిఫాబాద్ , వాంకిడి, కొండపల్లిలలో నేడు , రేపు......సిర్పూర్, కౌటాల, జైనూర్ లలో నేడు ఒకరోజు పత్తి కొనుగోలు ప్రక్రియ నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఎల్లుండి నుండి యదావిధిగా పత్తి కొనుగోళ్లు జరుపుతామన్నారు.

**(పిటీసీ)**

**R&B Minister**

నల్గొండ జిల్లాలో రహదారుల విస్తరణ, పటిష్టతకు 204 కోట్ల రూపాయలు  మంజూరు చేశామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ పట్టణంలోని లతీఫ్ సాహెబ్ గుట్టకు ఘాట్ రోడ్ నిర్మాణం ,  బ్రహ్మంగారిమఠం శివాలయం రోడ్డు నిర్మాణాలకు  140 కోట్ల రూపాయలు వ్యయం చేపట్టబోతున్నామన్నారు. నల్లగొండ, నార్కట్ పల్లి, తిప్పర్తి, కనగల్ మండలాల మధ్య అంతర్గత రోడ్ల నిర్మాణానికి మరో  64 కోట్ల రూపాయలతో పనులు మంజూరు చేశామన్నారు.

**(పిటీసీ)**

## **REV. PM – HARYANA**:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు జీవిత బీమా సంస్థ  ప్రవేశ పెట్టిన కొత్త  భీమా సఖి పథకాన్ని హర్యానా  లోని పానీపట్లో  జరిగే ఒక కార్యక్రమంలో ప్రారంభిస్తారు.  భారత జీవిత బీమా సంస్థ రూపొందించిన భీమా సఖి  , యోజనలో భాగంగా పదవ తరగతి  ఉత్తీర్ణులై 18

నుంచి 70 సంవత్సరాల మహిళలను సాధికారులను చేయడం లక్ష్యంగా శిక్షణ ఇస్తారు. ఆర్థిక సాక్షరతను పెంపొందించేందుకు బీమా గురించిన చైతన్యాన్ని పెంచేందుకు వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, మొదటి మూడేళ్ల పాటు స్టైపండ్ కూడా ఇస్తారు. శిక్షణ అనంతరం వారు ఎల్ఐసి ఏజెంట్లుగా పనిచేస్తారు.

**NSD**

**PARLIAMENT ADJOURNED**

పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి . లోక్ సభ ఉదయం సమావేశమైన వెంటనే కాంగ్రెస్ డిఎంకె , తదితర ప్రతిపక్ష సభ్యులు ఒక ప్రముఖ వాణిజ్య సంస్థపై వచ్చిన లంచం ఆరోపణలపై సభలో గందరగోళం సృష్టించారు . ప్రశ్నోత్తరాల సమయం ముఖ్యమని, ప్రశ్నోత్తరాల సమయంలో ఇతర అంశాలను ప్రస్తావించరాదని స్పీకర్ ఓం బిర్లా చెప్పి సభ సజావుగా పనిచేసేలా సహకరించాలని కోరినా ప్రయోజనం లేకపోవడంతో సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. రాజ్యసభ ఈ ఉదయం సమావేశమైన వెంటనే అధికార, ప్రతిపక్ష సభ్యులు వివిధ అంశాలపై ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసులను సభాధ్యక్షుడు జగదీప్ ధంకర్ తిరస్కరించారు. సభ సజావుగా పని చేసేలాగా చూడాలని ఆయన సభాపక్ష నాయకులను కోరారు. సభా నాయకుడు జేపీ నడ్డా మాట్లాడుతూ ... అధికార పక్షం సభలో జీరో అవర్లో చర్చలు జరపాలని భావిస్తోందని ప్రతిపక్షాలు మొత్తం తమకు అనువైన పైఖరిని ఎప్పటికప్పుడు మారుస్తున్నాయని ఆరోపించారు . పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ ప్రతిపక్షాలు తమ సౌలభ్యం కోసం ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

NSD